## ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో

# ఘనంగా పంద్రాగస్టు

ప్యారిస్, ఆగస్టు 15: 75 స్వాతంత్ర్యదిన వేడుకలను రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రాయపేటలోని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ కార్యాలయమైన సత్యమూర్తిభవన్‌లో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ అళగిరి 150 అడుగుల ఎత్తు జెండాకు ఏర్పాటు చేసిన పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ నూలు వడికిన రాట్నం నమూనాను ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. అదేవిధంగా స్థానిక టీనగర్‌లో వున్న బీజేపీ ప్రధాన కార్యాలయమైన కమలాలయంలో సీనియర్ నేత ఇలగణేశన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అనుబంధశాఖల నిర్వాహకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక అన్నాసాలైలోని డీఎంకే ప్రధాన కార్యాలయమైన అన్నా అరివాలయంలో పార్టీ రాజ్యసభ సభ్యుడు ఆర్ఎస్ భారతి జెండావందనం చేశారు. అదేవిధంగా అళ్వార్‌పేటలోని టీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు జీకే వాసన్ జెండాను ఎగురవేశారు. టీనగర్‌లోని సీపీఐ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేత ఆర్ నల్లకన్ను జాతీయ జెండా ఎగురవేశారు. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల్లో పంద్రాగస్టు పండుగ ఘనంగా జరిగింది. అంతేగాక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చెందిన కార్యాలయాల్లోనూ స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా జరిగింది.



పోరూర్‌లోని శ్రీరామచంద్రా మెడికల్ కళాశాలలో స్వాతంత్ర్య సమరయోధుడిని సత్కరిస్తున్న చాన్స్‌లర్ వీఆర్ వెంకటాచలం, వైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ పీవీ విజయరాఘవన్